విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com కర్నూలు, సోమవారం 07, నవంబర్ 2022

సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంపిక కావడం ఆనందనీయం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : సీపీఐరాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులుగా ఎంపికైనా డి.జగదీష్ మొదటి సారి అనంతపురం జిల్లాకు వచ్చిన సందర్భంగా అనంతపురం రైల్వే స్టేషన్ నుండి సీపీఐ కార్యాలయం వరకు జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. రైల్వేస్టేషన్ నుండి సీపీఐ జిందాబాద్. భారతీయ కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి జగదీష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం చేరుకోవడంతో కార్యకర్తలు పూలలు కేకలు, కోలాహాలాల మధ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్‌కు జిల్లా కార్యదర్శి జాఫర్ చాయ్ కార్యదర్శి మల్లికార్జునలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ చేపట్టిన అనేక ఉద్యమాలలో నీతి నిజాయితీతో క్రమశిక్షణతో పని చేసినందున నేడు రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు మంచి స్థానం లభించిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు. గతంలో వీకే ఆదినారాయణ రెడ్డి వంటి ప్రముఖులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేశారని ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా పని చేశారని ప్రస్తుతం ఈ పదవి అనంతపురం జిల్లాకు ఇవ్వడం అదృష్టంగా భావించడంతో పాటు ఈ జిల్లాకు మరింత బాధ్యతను పెంచారని రాష్ట్ర పార్టీని జగదీష్ కొనియాడారు. జాఫర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఏఐఎస్ఎఫ్ అనేక పోరాటాలు చేసి సిపిఐలో 14 సంవత్సరాలుగా జిల్లా కార్యదర్శిగా కొనసాగి అనేక ఉద్యమాలు చేసే పార్టీని బలోపేతంగా నడిపి నేడు రాష్ట్రస్థాయిలో సిపిఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంపిక కావడం నిజంగా ఆనందనీయం విద్యార్థి దశమించునే పార్టీలో అనేక పదవులను చేపట్టి నేడు రాష్ట్ర సీపీఐ కౌన్సిల్ సభ్యులుగా ఎంపికైన మల్లికార్జున చేసిన పార్టీకి సేవలను కొనియాడారు అదే విధంగా చేతివృత్తుల సంఘం నాయకుడు సిపిఐలో కీలకంగా పనిచేస్తున్న లింగమయ్య కూడా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక కావడం అదేవిధంగా పట్టణ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీరాములు కుటుంబం అనేక సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి శ్రీరాము లకు కూడా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయడం నిజంగా అభినందనీయం సిపిఐ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయడం వల్ల నేడు రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు మంచి గౌరవాన్ని అందించారని కొనియాడారు. సిపిఐజిల్లా నాయకులు శ్రీరాములు లింగమ య్య రమణయ్య రాప్తాడు నియోజకవర్గం రామకృష్ణ,నారాయణస్వామి,రమణయ్య, రమేష్,మద్రి స్వామి, హాలీపీరా,రాజేషు, నాగ రాజు, శ్రీకాంత్, రామకృష్ణ, వరలక్ష్మమ్మ, జయమ్మ, కుళ్లాయి స్వామి, చిరంజీవి, ఆనంద్, సంతోష్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల నిర్మూలనకు కత్తి, పోతులను గెలిపించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డిని పోతుల నాగరాజుని పట్టభద్రులు ఉపాధ్యాయులు గెలిపించాలని ఆదివారం సిపిఐ నాయకులు ఎమ్మె ల్సీ ఎలక్షన్ల ఓటర్ నమోదు పత్రాలను అందజేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రు లు ఉపాధ్యాయులు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరుద్యోగ సమస్యల నిర్మూలనకు అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురళీకృష్ణ,ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం సహాయ కార్యదర్శి వినోద్ కుమార్ ,సిపిఐ నాయకులు మల్లయ్య ,నాగేంద్ర,గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టోర్నమెంట్లో తాడిపత్రి జట్టు విజయం

విశాలాంధ్ర - తాడిపత్రి : ఏపీఎల్ అండర్ 15 జిల్లా స్థాయి టోర్నమెంట్లో తాడిపత్రి జట్టు విజయం సాధించింది. ఆదివారం గుంతకల్లు పట్టణంలో జిల్లా స్థాయి స్థాయి టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాస్థాయి అనంత ప్రీమియర్ లీగ్ పోటీలలో తాడిపత్రి జట్టు మరియు గుంతకల్ రైల్వే జట్లు తలపడ్డాయి. ట్రాస్ గెలిచి తాడిపత్రి బౌలింగ్ ఎంచుకుంది. గుంతకల్ జట్టు భార్గవన్ అద్భుత బౌలింగ్‌తో 109 పరుగులకు ఆలౌట్ అయింది. భార్గవ్ 5 వికెట్లు, అక్షయ్ 2 వికెట్లు సాధించారు. తర్వాత బ్యాటింగ్ చేసిన తాడిపత్రి జట్టు 110 పరుగులు సాధించి జట్టులో గౌతం 35 పరుగులు భాను స్రావంత్ 20 పరుగులు సాధించి తాడిపత్రి జట్టు విజయం సాధించింది. విజయం పట్ల ఏటీఎల్ రామాంజనేయులు, సీనియర్ కోచ్ సాదిక్ వలి, గుంతకల్ కోచ్ ఇనాయతుల్ల, తాడిపత్రి కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.

దండోరా మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం దండోరా నూతనకమిటీని ఆదివారం ఉరవకొండ రోడ్లు భవనాల అతిథి గృహంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నుకున్నట్లు అనంతపురం జిల్లా దండోరా అధ్యక్షులు యం.రాజు మాదిగ తెలిపారు.మండల అధ్యక్షులుగా మల్లప్ప, ఉపాధ్యక్షులు చిన్న ఎన్నప్ప, మండల ప్రధాన కార్యదర్శిగా సురేష్, కార్యదర్శులుగా రామన్న, సోమశేఖర్, చంద్ర,మల్లికార్జున, ఉద్యోగం వన్నూరు స్వామితో పాటు మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు రాజు తెలిపారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని కరకముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 33మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పిడి మంజునాథ్ పేర్కొన్నారు. టెన్నికాయిట్‌కు 16 మంది అథ్లెటిక్స్‌కు ఒకరు యోగా విభాగానికి 16మంది ఎంపిక అయినట్లు వారు తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ రామాంజనేయరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, వైఎస్ఆర్సిపి నాయకులు రామురెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రేణుమాకులపల్లి గ్రామానికి చెందిన కురుబ పురుషోత్తం అనారోగ్యానికి గురికావడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. సహాయం కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి స్పందించి రూ. 20 వేలు రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కులను ఆదివారం వై.శివరామి రెడ్డి కొనకొండ్ల గ్రామంలో బాధితులకు అందజేశారు. సీఎం సహాయనిధి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ శివరామి రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజనేయులు, సుధాకర్, పాల్తూరు మహాలింగ తదితరులు పాల్గొన్నారు.

8న ఆలయం మూసివేత

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఈనెల 8వ తేదీ మంగళవారం పౌర్ణమి చంద్రగ్రహణం కారణంగా మూసి వేస్తున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. గ్రహణం పూర్తి అయిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం తిరిగి బుధవారం ఉదయం తెరుస్తున్నట్లు తెలిపారు.

గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి లభ్యత

విశాలాంధ్ర - రాప్తాడు : నియోజకవర్గంలో గార్మెంట్ పరిశ్రమలు నెలకొల్పడం వల్ల నిరుద్యోగులతోపాటు పరోక్షంగా మరింత మందికి ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. గార్మెంట్స్ ఎక్స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ రాజస్థాన్ (గేర్) డైరెక్టర్లు ఆదివారం జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో కలిసి రాప్తాడు నియోజకవర్గంలో పలు చోట్ల స్థలాలు, జగన్న కాలనీలను పరిశీలించారు.గార్మెంట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారం, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చొరవతో వీలైనన్ని పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలు గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువగా అనుకూలంగా ఉంటాయని,ఇక్కడ వీలైనంత ఎక్కువమంది లేబర్ అందుబాటులో ఉంటుందన్నారు. జగనన్న కాలనీల్లో నివాసాలు ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి జగనన్న కాలనీని గార్మెంట్ క్లస్టర్ మార్చబోతున్నామని, ఇదే విషయాన్ని గేర్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా చెప్పారన్నారు. గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు సీఎం ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేశారన్నారు. ఆలమూరు లేఔట్ వద్ద 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని...ఈ భూమిని చదును చేసి వారికి అప్పగిస్తామన్నారు. ఈ విషయంపై సీఎం కార్యాలయ అధికారులు, ఏపిఐఐసి ఇండస్ట్రియల్ అధికారులతో ఇప్పటికే మాట్లాడారన్నారు. ఎమ్మెల్యే వెంట రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కిరణ్ మోడ్స్, సేనాపతి ఇంప్లెక్స్, ఎక్తా ఫ్యాషన్స్, శిల్పాయన్ డెకార్, నామ్స్ ఓవర్సీస్, ఆర్ టెక్స్టైల్స్, రెయిన్బో టెక్స్పాబ్ ప్రైవేట్ లిమిటెడ్, సార్క్ ఒరిజినల్, గుడ్విల్ ఇంపెక్స్ లిమిటెడ్, పవన్గు ఎంటర్ప్రైజస్, ఆగమ్ ఫ్యాషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సవి ఎక్స్పోర్ట్ కంపెనీ ప్రతినిధులు ఉన్నారు. ఆలమూరు లేఅవుట్ సమీపంలో నిర్మాణం జరుగుతున్న తోపుదుర్తి మహిళ సహకార పాల డెయిరీ గురించి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 'గేర్' ప్రతినిధులకు వివరించారు. డిసెంబర్ 21న ఈడెయిరీని ప్రారంభించి నియోజకవర్గంలోనే మహిళా రైతులకు అంకితం చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉచితంగా వెరికోస్ వ్యాధి పరీక్షలు

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయం వద్ద ఆదివారము రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిస్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే ఉచిత వెరికోస్ వెయిన్స్ వైద్య పరీక్షలు నిర్వహించామని అధ్యక్షుడు షాకీర్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎంతోమంది పేద ప్రజలు వెరికోస్ వెయిన్స్ వ్యాధి,తో బాధపడు తున్న విషయం తమ సభ్యులకు తెలిసినది. దీంతో వెరికోస్ వ్యాధికి సంబంధించిన వైద్యులను పట్టణానికి రప్పించి దాదాపు 120 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ కార్యదర్శి కిషోర్, పివి సుబ్రహ్మణ్యం, ఇస్మాయిల్,అనిల్, మాబు సాహెబ్, రామ్ సుబ్బారెడ్డి, రఫీ, రంజిత్ రామ్మూర్తి, అవిస్ హాస్పిటల్స్ డాక్టర్ కాశి సిబ్బంది పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని ఎన్జీవో హోమ్ నందు ఆదివారం నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇగుడూరు రాజా మాదిగ ఆధ్వర్యంలో మాదిగల మహా ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఈ అన్యాయంపై ప్రశ్నించడానికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ పరిశపోగు శ్రీనివాసరావు మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ కోసం నవంబరు 8వ తారీఖు నుంచి 28వ తారీకు వరకు జరుగునున్న మాదిగల తిరుగుబాటు మహాధర్నా కు నియోజకవర్గ స్థాయి నుండి మండల గ్రామ స్థాయి వరకు రాష్ట్ర మాదిగలందరూ కలిసి మాదిగల తిరుగుబాటు మహాధర్నా కు సిద్ధపడదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శివుడు, పెదన్న, వీరయ్య, యాడికి సూరి, భాస్కర, కంబగిరి లు పాల్గొన్నారు.

వెనుకబడిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : వెనుకబడిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్రాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగార్జున పత్రికాముఖంగా తెలియజేశారు. ఈనెల 11 వ మరియు 12 తేదీన విశాఖ పర్యటన కోసం వస్తున్నా భారత్ ప్రధాని నరేంద్ర మోడీ కు విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలనీ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున డిమాండ్, చేశారు. ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రానికి విశాఖకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావడం చాలా సంతోషకరమే ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వెనుకబడ రాష్ట్రాన్ని ప్రత్యేక హోదా కల్పించి మోడీ సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ముప్పై రెండు మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం వేలాదీ రైతులు త్యాగం అనేకా వేల ఎకరాలు భూములను త్యాగ ఫలితం విశాఖ ఉక్కు అన్నారు, ప్రత్యక్షంగా నాలభై వేలు పరోక్షంగా అరవై వేల మంది కార్మికులు ఉద్యోగులు పనిచేస్తున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేతులకు అప్పగించడం విషయం చాలా బాధాకరము అన్నారు అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ హోదా కలిగినటువంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కేంద్రం సహాయ సహకారాలు అందించాలి. విభజనచట్టంలో హామీలన్నీ అమలు చేయాలి అన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలి.అన్ని పేర్కొన్నారు. అన్ని విధాలుగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముమ్మరంగా నిధులు సహాయ సహకారాలు వెంటనే అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గురు స్వామి, తిప్పేస్వామి, నరసింహులు, చిన్న వీర, ప్రశాంత్ రెడ్డి, అంజి, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా మురళికృష్ణ

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణానికి చెందిన సీపీఐ జనసేవాదల్ ఇన్స్ట్రక్టర్ కురుబ మురళీకృష్ణ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నికయ్యాడు. విజయవాడలో జరిగిన సీపీఐ కార్యవర్గ సమావేశంలో కె.మురళీ కృష్ణను ఎన్నుకున్నారు. పిన్న వయస్సులో ఈ పదవి చేపట్టడం ఆనందంగా ఉందని మురళీకృష్ణ తెలిపారు.పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా అని తెలి పారు.ఆయనకు సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, గుంత కల్లు మండల సీపీఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియచేశారు.

సెపక్ తక్రా జిల్లా జట్లు ఎంపిక

విశాలాంధ్ర-ఉరవకొండ : సెపక్ తక్రా జిల్లా క్రీడా జట్ల ఎంపిక ఉరవకొండ మండల ఆమిద్యాల ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం,సత్య సాయి జిల్లాల స్కూల్ గేమ్స్ కార్యదర్శులు రవి కుమార్,అంజన్,స్కూల్ గేమ్స్ జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈపోటీలలో జిల్లా వ్యాప్తంగా 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో అమిద్యాల క్రీడాకారులు ప్రథమ స్థానం, ఉరవకొండ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం క్రీడాకారులు ద్వితీయ స్థానం,మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం క్రీడాకారులు తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు.బాలికల విభాగంలో వజ్రకరూర్ మండలం తట్రకల్లు క్రీడాకారులు ప్రథమ స్థానం,ఆమిద్యాల క్రీడాకారులు ద్వితీయ స్థానం,ఉరవకొండ క్రీడాకారులు తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు.విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. పేరెంట్స్ కమిటీ స్కూల్ చైర్మన్ రామాంజనే యులు,ఖోఖో క్రీడా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి,పీఈటీలు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - యాడికి : మండలంలో ఓటరు నమోదు చేసుకోని పట్టభద్రులందరూ నమోదు చేసుకోవాలని ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాటాడుతూ పాత ఓటర్ లిస్ట్ రద్దు అయిందని డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనన్నారు. నమోదుకు నవంబర్ 7వ తేదీ ఆఖరి రోజు అని నమోదుకు తేదీ పొడగించరని అన్నారు.రాయలసీమ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో పాల్గొనాలంటే పట్టభద్రులం దరూ ఓటరు నమోదు చేసుకోవాల్సిందేనని ఆయన అన్నారు. ఫారం 18 పూర్తి చేసి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేయవచ్చని,లేదా యాడికి లోని వోడాఫోన్ ప్రక్కన ప్రసాద్ నెట్ సెంటర్ నందు ఉచితంగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవచ్చన్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే

విశాలాంధ్ర - రాప్తాడు : వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్ రెండోసారి ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. వైసీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం రాప్తాడులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జగన్ సీఎంగా అధికారం చేపట్టిన మూడున్నరేళ్లలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పథకాలు ప్రవేశపడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. ప్రతిపక్ష నాయకులు బాబు, పవన్, మరో జాతీయ పార్టీ బీజేపీలు ఒక్కటై ఎన్ని వన్నగాలు పన్నినా వైసీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో కన్వీనర్, యూత్ కన్వీనర్లు జూటూరు శేఖర్, చిట్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన మరపు రాని యాత్ర

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : జననేత సీఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడిన పాదయాత్ర ప్రారంభించి 5 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆదివారం పాదయాత్ర, జగనన్న పరిపాలనను గుర్తు చేసుకుంటూ బొమ్మనహాల్ మండలంలోని గోవిందవాడ, ఉద్దేహాళ్, గోనెహాళ్ గేట్, బొమ్మనహాల్ గ్రామంలోని వైకాపా నాయకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, పరమేష్, గురు రాజ్ గౌడ్, సర్పంచ్ వన్నూరు స్వామి, తిప్పేస్వామి, రాజశేఖర్, చిక్కన్న, ఉద్యహాలు వన్నూరు స్వామి, బొమ్మనహాళ్ నాయుడు, బసవరాజ్, ప్రభాకర్ నాగరాజు పాల్గొన్నారు.

నూతన జంటను ఆశీర్వదించిన బండి క్రిష్టప్ప

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణానికి చెందిన కిరాణా హోల్ సేల్ వ్యాపారి ఎం.ఎస్. కృష్ణమూర్తి కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన జంటను ఆశీర్వదిం చిన నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు బండి క్రిష్టప్ప,ఆదివారం మధ్యాహ్నం పట్టణంలోని చిందనూరు కళ్యాణ మండపంలో పావని కార్తీక్‌ల నిశ్చితార్థం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రవిచంద్ర, సూర్య జాన్సన్, రఘు నాయక్, హనుమాన్ జి. రావు, కురుబ గురు మాల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన జిల్లాలు ప్రత్యేక హోదా సాధించాలి

విశాలాంధ్ర - రాయదుర్గం : వెనుకబడిన జిల్లాలు ప్రత్యేక హోదా సాధించాలని. వెనుక బడిన రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రత్యేక హోదాకి అర్హత ఉందని లోక్ సత్తా పార్టీ బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత ఈనెల 11న విశాఖకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై ఒత్తిడి రంగం సిద్ధం చేయాలని లోక్ సత్తా పార్టీ బాబు డిమాండ్ చేశారు. రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలు పూర్తి అభివృద్ధి చెందాలంటే ప్రధాని నరేంద్ర మోడీని ఓపించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుకబడిన జిల్లాలు ప్రత్యేక హోదా డిమాండ్ చేయాలన్నారు. రాయలసీమ ఉత్తరాంధ్రకి ప్రత్యేక హోదా పొందడానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్నాయని, కేంద్రం నుండి మన నాయకులు హోదా సాధించగలిగితే అనేక పరిశ్రమలు వస్తాయని, దీనితో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితో పాటుగా యువతకి నిరుద్యోగ సమస్య ఉపాధి లభిస్తుందన్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లోని అధికార ప్రతిపక్ష పార్టీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఒత్తిడి పెంచేందుకు రంగం సిద్ధం చేయాలని బాబు కోరారు. పారిశ్రామిక రాయితీలు లేకపోతే అభివృద్ధి శూన్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజకీయ కీచక వాటిని అడ్డం పెట్టుకొని బిజెపి అందరినీ ఆడుకుంటుందని, ప్రత్యేక హోదా వలనే ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు అభివృద్ధి చెందాయని అని అన్నారు. మన రాష్ట్రానికి చెందిన రెడ్డి ల్యాబ్స్ అరబిందో ర్యాన్ బ్యాక్సీ సిప్లా డాబర్ బ్లూ స్టార్ అంబుజా మైక్రోటెక్ లాంటి దిగ్గజ సంస్థలు హోదా ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో తమ యూనిట్లను ప్రారంభించారు అన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని పార్టీల నాయకులు రాజకీయ లబ్ధిని వదిలి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లా కోసమైనా హోదా కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని లోక్ సత్తా పార్టీ వెంకటరమణ బాబు కోరారు.

మహారాజశ్రీ ఐదవ అదనపు జిల్లా జడ్జికోర్టు, తిరుపతి

I A No.134/2020, I A No. 133/2020
I A No. 555/2019, O.S.No. 41/2015

జి కె జె రెడ్డి - పిటిషనర్

VS

వై శ్రీనివాస రెడ్డి - రెస్పాండెంట్

ప్రతివాదికి నోటీసులు

To
వై శ్రీనివాస రెడ్డి తండ్రి వై చెన్నా రెడ్డి, ఇంటి నెం. 17-1194, రాజేంద్రనగర్, గుంతకల్లు టౌన్, అనంతపురం జిల్లా.

పై దావాలో మీ యొక్క హాజరుకుగాను 17-11-2022 న పై కోర్టులో వాయిదా వున్నది. ఆదినం ఉ॥ 10.30 గం॥లకు మీరు గానీ, మీతరపు వకీలు గానీ పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

రాయపనేని గజేంద్ర, జి.వేణుమాధవ్
అడ్వకేట్స్, తిరుపతి.
సెల్: 9490276001

ప్రజల కష్టా సుఖాలు తెలుసుకొనేందుకే ప్రజాసంకల్పయాత్ర

విశాలాంధ్ర - రాయదుర్గం : ప్రజా కష్ట సుఖాలు తెలుసుకొనేందుకు ఆనాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి నేటికీ అయిదు ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షుడు కాపు రామాచంద్ర రెడ్డి ఆదివారం కేటిఎస్ డిగ్రీ కళాశాల వద్ద ఉన్నా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు పండ్లు బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు పాలనా ప్రజావ్యతిరేకంగా సాగేది, ప్రతిపక్షాల గొంతు నొక్కేసేవారు అందుకే ఆనాడు జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ నుండి బైటకు కు వచ్చి ప్రజాసంకల్ప యాత్ర చెప్పట్టారు, ఇడుపూలపాయ నుండి శ్రీకాకుళం వరకు సుమారు 341రోజులు 3648 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగించారు .అయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు నేరుగా కళ్లారా చూసి నేను విన్న -నేను ఉన్నా అంటూ ప్రతి కులానికి ప్రతి వర్గానికి వృద్ధులకు విద్యార్థులకు రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారు. రాబోవు 2024 ఎన్నికలో అందరు కట్టకట్టుకొని వచ్చిన జగన్ మోహన్ రెడ్డిని ఓడించాలేరని అయన చెబుతున్నట్టు 175/175 కచ్చితంగా విజయం సాధిస్తామని తెలిపారు,అనంతరం వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమాలు మున్సిపల్ చైర్మన్ పోరాలు శిల్ప.తో పాటు అయిదు మండల కన్వీనర్లు,నాగిరెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి మల్లికార్జున హిరదేహల్ మంజు ఆనందు తిమ్మారెడ్డి టెంకాయ్ మహేష్, ఆర్. కొత్తపల్లి సత్తి పాలు శీనా తో పాటు వార్డ్ కౌన్సిలర్లు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు వంశీ శనివారం మాళాపురం వద్ద ఆటో బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కొట్టాలపల్లి సర్పంచ్ మోదుపల్లి రామాంజనేయులు, ఉరవకొండ వైసీపీ నాయకులు బ్యాంక్ ఓబులేసు,తిప్పయ్య, బసవరాజు,మీనుగాఎర్రిస్వామి, శంకరయ్య, ఆంజనేయులు తదితరులు ఆదివారంప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, నవంబర్ 2022

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొండలను విచ్చలవిడిగా జెసిబిలతో తొవ్వించి ట్రాక్టర్ల ద్వారా తోలి అమ్మి సొమ్ము చేసుకుంటున్న సంఘటన చోటు చేసుకుంటుంది.గత రెండు సంవత్సరాలుగా ఈ గ్రామ సమీపంలో ఉన్న నల్లగొండ, బుక్కపట్నం రోడ్ లో ఉన్న అక్కమ్మ గారి కొండలను జెసిబి లతో అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు తవ్వకాలు చేపడుతున్నాడు. కొండలను ఈ విధంగా తవ్వుతున్న కూడా రెవిన్యూ అధికారులు కానీ జిల్లా మైన్స్ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.పెనుగొండ రహదారిలో జగనన్న కాలనీ పైభాగాన ఈ మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా తవ్వేయడం ద్వారా కింద ఇల్లు నిర్మించుకుంటున్న వారికి ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అక్కమ్మ గారి కొండ వద్ద చెరువుకు సపోర్టుగా ఉన్న కొండను తువ్వేయడం ద్వారా భవిష్యత్తులో చెరువుకు ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లిన వారు పట్టించుకోలేదన్నారు. అధికారులకు మామూలు అందుతున్నందున ఇలా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ మట్టిని ప్రైవేటు వ్యక్తులకు ఒక్కొక్క ట్రాక్టర్ మట్టి 700 రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అన్నారు శుక్రవారం రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తుండగా తాహసిల్దార్ కు ఒక వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ తవ్వకాలు నిలిపివేశారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి కలదని యువర్ ఫౌండేషన్ కార్యదర్శి సుంకు బదిరి సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్లు కోటేశ్వరరావు శీలా నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం కావేరి హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు వారి ఆధ్వర్యంలో స్థానిక యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య ,ఆర్థోపెడిక్ సర్జన్ విజయ్ కులకర్ణి, కార్డియాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్ రాజేష్ లచే వైద్య చికిత్సలను రోగులకు అందజేశారు. అనంతరం యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ శిబిరానికి 180 మంది రోగులు రావడం జరిగిందని, వీరందరికీ ఉచిత వైద్యంతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. అవసరమైన వారికి ఈసీజీ/ఈకో/షుగర్ పరీక్ష/బిపి పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరానికి ఇంతటి విశేష స్పందన రావడం పట్ల బెంగళూరు వైద్యులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కావేరి హాస్పిటల్ పిఆర్వో మునీంద్ర, యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారావు, చాంద్ బాషా, బండ్లపల్లి రంగనాథ్, రమేష్ బాబు, జయరాం, పోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపి నాయకులు పై విరుచుకుపడిన జనసేన

విశాలాంధ్ర-పెనుకొండ : ఇప్పటం గ్రామంలో జరిగిన కూల్చివేతలను పెనుకొండ జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూది ఇప్పటం గ్రామ ప్రజలు చేసిన నేరం ఏంటి మార్చి 14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కి సభ పెట్టుకోడానికి స్థలం ఇవ్వడమే వారు చేసిన నేరమా? మరి ముఖ్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎక్కడికి వెళ్లినా అడ్డుకోవడానికి చూస్తున్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షే మీరు ఇలాగే చేస్తే మీ ప్రభుత్వం కూలడం ఖాయం.మీ ప్రభుత్వ పతనం దిశగానే మా అడుగులు ఉంటాయని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేలను మంత్రులని పెనుకొండ జనసేన నాయకులు హెచ్చరించారు. మండల అధ్యక్షులు మహేష్,రాజేష్,హరి నాయక్ మాట్లాడుతూ శనివారం రోజున జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇప్పటం గ్రామ ప్రజలను పరామర్శించడానికి వెళితే అక్కడ పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని జనసేన పార్టీ అధ్యక్షులని ఆపడం చాలా దురదృష్టకరం ఒక ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధ్యక్షులు ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజల దగ్గరికి వెళ్ళనీయకుండా అడ్డుకోవడం సరికాదని, ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా విరుచుకుపడ్డారు.రాజేష్మండల అధ్యక్షులు మహేష్,ఉపాధ్యక్షులు మంజునాథ్,సురేష్ బంగారం,హరినాయక్,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు ఆదివారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాములు నేతృత్వంలో రెండు రోజుల క్రితం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ దాడులు నిర్వహించిన సందర్భంగా సిపిఐ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి జరిగిన సమాచారాన్ని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సిపిఐ యొక్క మద్దతు ఉంటుందని,భయపడాల్సిన అవసరం లేదని తెలుపుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రోజురోజుకు పోలీస్ కేసులు సిబిఐ ఎసిబి కేసులు ఎక్కువ అవుతున్నాయని రాక్షస రాజ్యం నడుస్తుందని వారు తెలిపారు. సిపిఐ నాయకులు జాఫర్, మల్లికార్జున, కిష్టప్ప,వెంకట రాముడు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మరుకుంటపల్లి గ్రామానికి చెందిన రాము శాంతమ్మల కుమారుడు తేజ ఐదు సంవత్సరాలు ఈ బాలుడు గోరంట్లలో ఒక పాఠశాలలో చేర్పించినారు. అక్కడే హాస్టల్లో ఉండి చదువుకునేవారు. ఆదివారం ఉదయం గోరంట్ల నుండి బస్సులో బ్యాగు తీసుకుని కొత్త చెరువుకు చేరుకున్నాడు. అన్నపూర్ణ హెూటల్ వెనుక భాగంలో తిరుగుతుండగా పోలీసులు గమనించి ఆ బాలుడిని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. విచారణ నిర్వహించి మరుకుంటపల్లి గ్రామానికి చెందిన బాలుడుగా గుర్తించి వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లింగన్న, పోలీసులు రవి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి శంకరుకు సన్మానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: గతంలో ముఖ్యమంత్రి నిర్వహించిన పాదయాత్రలో కొత్తచెరువుకు చెందిన పాదయాత్రలో పాల్గొన్నారు.రాష్ట్ర రాజధాని తాడేపల్లి గూడెంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో జోగి రమేష్, మెరుగు నాగార్జున ఆయన ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి మెమెంటోను అందజేశారు. అనంతరము వారిని అభినందించారు. వైయస్సార్ కార్యకర్తల ప్రతినిధి ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇళ్లను కూల్చివేయడం హేయమైన చర్య

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: కృష్ణాజిల్లా ఇప్పటం గ్రామములో రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లను కూల్చివేయడం హేయమైన చర్య అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ కేవలం జనసేన పార్టీ ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చినందుకు వైసిపి వారు కక్ష సాధింపు చర్యలో ఇటువంటి చర్యలు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. రోడ్డు విస్తరణలో గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, అబ్దుల్ కలాం దేశనాయకుల విగ్రహాలు కులదోసి వైఎస్సార్ విగ్రహాన్ని మాత్రం కోరదోయకుండా పోలీస్ బందోబస్తు పెట్టడం పట్ల వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ సలహాదారులుగా వ్యవహరించాల్సిన సజ్జల రామకృష్ణారెడ్డి రాజ్యాంగేతర శక్తిగా ఎదుగుతూ షాడో సీఎంగా వ్యవహరిస్తూ విధ్వంశాలకి పాల్పడుతున్నారని, అలాగే జోగి రమేష్, కొడాలి నాని, అంబటి రాంబాబు నోర్లు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజలు తరిమికొట్టే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని వారు హెచ్చరించారు.

జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రభంజనం

విశాలాంధ్ర-ఉరవకొండ: జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఒక ప్రభంజనం అని వైస్సార్సీపీ నేతలు అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఉరవకొండ పట్టణంలో వైస్సార్సీపీ శ్రేణులు వేడుకలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. జోహార్ వైస్సార్ జై జగన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బ్యాంక్ ఓబులేసు, ఉప సర్పంచ్ వన్నప్ప, నాయకులు మీనుగా బసవరాజు, సింగాడి తిప్పయ్య, కౌడికి గోవిందు, వడ్ల షేక్షావలి తదితరుల మాట్లాడుతూ వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ప్రజల కష్టాలను తెలుసుకుని దానికి అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.నాటి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నేటి పాలన దేశానికే ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవలయాల నిర్మాణాలతో గ్రామం శుభిక్షంగా ఉంటాయన్నదే ధేయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గ్రామం సుబక్షంగా ఉండాలన్న ఉద్దేశంతో గ్రామంలో రామాలయం నిర్మాణం తోపాటు విరాంజనేయ ఆలయములో శివాలయం, నందివిగ్రహాలను శివాలయములో ఏర్పాటు చేయాలని గ్రామస్థుల సూచనమేరకు దాదాపు 50లక్షలతో వీరాంజనేయ ఆలయం నిర్మాణ చేపడుతున్నట్లు నాగారెడ్డిపల్లి వీరాంజనే ఆలయకమిటి అధ్యక్షులు ఎం.వి రమణ (కడప)పేర్కొన్నారు. ఆదివారం ఆలయ నిర్మాణ పనులను పర్యవేక్షించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రత్యేకతను ఆలయ విశిష్టతను వివరించారు. గ్రామంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమైనది రామాలయం ని అందులో భాగంగానే గ్రామాన్ని అన్ని విధాల అన్ని రంగాలలో ఆదుకునే విధంగా ఉండేది వీరాంజనేయులు ఆలయముని అందులో భగవంతుని ఆశీస్సులు ఆ గ్రామ ప్రజలకు ఉండాలన్న లక్ష్యంతో శివుని ఆశీస్సులు గ్రామానికి సంపూర్ణంగా ఉన్నందున గ్రామంలో ఎటువంటి కక్షలు కార్పన్యాలు లేకుండా పచ్చని పొలాలు ప్రశాంత వాతావరణంగా ఉన్నందున గ్రామస్తుల అందరి సహాయ సహకారాలతో ఈ ఆలయాలు నిర్మాణం చేపడుతున్నట్లు వెంకటరమణ వివరించారు.ఆలయ నిర్మాణానికి. గ్రామస్తులు కడపలో విద్యాసంస్థలు నదుపుతున్నటువంటి చార్టెడ్ అకౌంటెంట్ పీ.కాసింఖాన్ 5లక్షల50వేల 500వందలు విరాలంగాఇచ్చారని,ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఎం.వి రమణ 5లక్షలు విరాళం అందజేశారు. గ్రామంలో లక్షనుండి 5వెలవరకు విరా లాలూ గ్రామప్రజాలు ఇచ్చారని ప్రకటించారు. ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. అధ్యక్షుడు గా ఎం.వి రమణ.కార్యదర్శిగా జి.వి శివారెడ్డి, సభ్యులుగా బండారు సూర్యనారాయణ,మాజీ సర్పంచ్ తమ్ముత్తక వెంకటరమణ, కోట్ల రాజారెడ్డి,పి రహీం ఖాన్,ఎం హనుమంత్ రెడ్డి, ఎం.శంకర్ రెడ్డి,ఎం జైచంద్ర, యోగేశ్వర్ రెడ్డి,తలదాత మోహన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

సవితమ్మకు మద్దతు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలుసుకొని పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి గోరంట్ల, పరిగి, రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ మరియు జిల్లా వ్యాప్తంగా ఆమె అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు సవిత ఇంటికి వచ్చి సిబిఐ దాడులు గురించి వివరాలు అడిగి తెలుసుకుని తమ సంపూర్ణ మద్దతు తమకు ఉంటుందని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుపుతూ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భయపడాల్సిన పనిలేదని, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు గురించి కొద్ది రోజులు ఓపిక పట్టాలని, మంచి రోజులు వస్తాయని, నాయకులు, కార్యకర్తలు ఆమెకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ఆర్థికంగా దెబ్బతీయడానికి ఇటువంటి కుట్రలు చేస్తున్నారని, కావున వైసిపి వారు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ దుందభి మోగించడానికి సిద్ధంగా ఉన్నామని, అధైర్య పడకుండా కార్యకర్తలకు అండగా ఉండాలని, మేము కూడా మీకు తోడుగా ఉంటామని నాయకులు కార్యకర్తలు తెలిపారు.

ప్రజాసంకల్ప యాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల పేద ప్రజలందరికీ కూడా సేవలు చేస్తూ వారి అభివృద్ధి కొరకే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పని చేస్తుందని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, ఇన్చార్జులు, వార్డు కౌన్సిలర్లు అందరూ కూడా సంబరాలను జరుపుకున్నారు. అనంతరం గుర్రం శ్రీనివాసరెడ్డి తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు,మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణ రెడ్డిలు మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వము చేయని పథకాలను నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనదైన శైలిలో పేద ప్రజలకు ఎన్నో పథకాలను అందించడం గర్వంగా ఉందని తెలిపారు. ప్రజలందరూ కూడా వైఎస్ఆర్సిపి పార్టీకి తమ మద్దతు కూడా తెలుపుతున్నారని, కొన్ని వామపక్షాలు అభివృద్ధిని ఓర్వలేక బురద చెల్లడం మానుకోవాలని హితవు పలికారు.వార్డు కౌన్సిలర్ గజ్జల శివతో పాటు 40 వార్డుల కౌన్సిలర్లు, వార్డుఇన్చార్జిలు,నాయకులు,కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్రా-నల్లచెరువు రూరల్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి నేటికీ ఐదేళ్ళు పూర్తి అయిన సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మిరెడ్డిపల్లి యందు గల దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూల మాలవేసి ఘననివళులర్పించారు.మాజీ ఎంపిటిసి బొమ్మి రెడ్డి నరసింహరెడ్డి.మాజీ సర్పంచ్ తిరుపాల్ రెడ్డి.యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి.కే.శ్రీనివాసులురెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి,సాంబ,శ్రీనివాసులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రం వైయస్సార్ ప్రధాన కూడలిలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి కి మండల వైయస్సార్ నాయకులు సమర్పించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేటికీ ప్రజా సంకల్ప పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా కేక్ ను కట్ చేసి తమ సంఘీభావం తెలియజేసిన ప్రజా ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 368 కిలోమీటర్లు 2005 గ్రామాలు 134 నియోజకవర్గాలు ప్రజా సంకల్ప పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలు తెలుసుకుని అప్పుడు ఇచ్చిన హామీలు దాదాపు 90% నెరవెరచారని ఎంపీపీచంద్రశేఖర్ స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి నారాయణ రెడ్డి స్థానిక సర్పంచ్ రూప ప్రసంగించారు. కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు మారుతి రెడ్డి, రవిశేఖర్ రెడ్డి, డీలర్ సినిమా నారాయణ, అమిర్, అంజన్ రెడ్డి, రంగయ్య, బి.నర్సింలు,పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణమునందు ఆదివారం మడకశిర రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ మరియు వైసీపీ నాయకులు కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర మొదలుపెట్టి ఐదు సంవత్సరాలు నేటితో పూర్తి అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అటెండర్ పై కౌన్సిలర్ దాడి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్న కృష్ణ పై, విధుల భాగంలో వార్డుకు వెళ్ళినప్పుడు, అక్కడ గల నాలుగో వార్డ్ కౌన్సిలర్ జెసిబి రమణ దుర్భాషలాడుతూ చెంపపై దెబ్బ కొట్టడంతో పాటు తోసుకుంటూ వెళ్లడం జరిగింది. దీంతో జరిగిన విషయాన్ని కృష్ణ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు తెలవగా,హుటాహుటిన కమిషనర్ అక్కడికి చేరుకొని జరిగిన విషయాన్ని తెలుసుకొని చట్టపరంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ రాజాకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో సీఐ రాజా కేసు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. వివరాలకు వెళితే నాలుగవ వార్డు శాంతినగర్ లో శేషయ్య తిరుపాల్ అనే అన్నదమ్ములు తమకు మున్సిపల్ ఆఫీస్ అనుమతించిన వరకే కాకుండా అదనంగా మిద్దె కడుతున్నందున, సమాచారాన్ని కనుగొని కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. గత మూడు రోజులుగా డివేషన్ నోటీస్ ఇవ్వడానికి కృష్ణ వెళ్ళగా, సంబంధిత వ్యక్తులు మేము తీసుకోము అని మొహమాటంగా చెప్పడంతో, ఆదివారం ఉదయం కమీషనర్ ఆదేశాల మేరకు శేషయ్య, తిరుపాల్ ఇంటికి అటెండర్ కృష్ణ వెళ్లారు. అక్కడే గల కౌన్సిలర్ జెసిబి రమణ కృష్ణను బూతు మాటలతో తిడుతూ నోటీసులను చించి వేయడంతో తోసుకుంటూ కృష్ణ పై దాడి చేశారు. అటెండర్ కృష్ణ ఎంత చెప్పినా వినకుండా నా దగ్గరికి వస్తావా ?అని దౌర్జన్యం చేశారు. మున్సిపల్ ఉద్యోగులపై బూతు పురాణము, దాడి గతంలోనే జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ దాడి విషయంలో మున్సిపల్ ఉద్యోగులు సీరియస్గా తీసుకొని రేపు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కౌన్సిలర్ జెసిబి రమణ క్షమాపణ చెప్పేంతవరకు మా పోరాటాలు ఆగవని ఉద్యోగ వర్గాలు తెలుపుతున్నాయి. అనుమతి లేని భవనాలను నిర్మించడంలో ఒక మున్సిపల్ ఉద్యోగి నోటీస్ ఇవ్వడం తప్ప ?అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. కమిషనర్ను కూడా గౌరవం లేకుండా మరోలా తిట్టడం ఇది సమంజసమా? అని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. దురుసుగా ప్రవర్తించిన కౌన్సిలర్ జెసిబి రమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

దాడిని తీవ్రంగా ఖండించిన సిపిఐ నాయకులు... ఒక మున్సిపల్ ఉద్యోగిపై దాడి చేస్తూ బూతు మాటలు తిట్టిన వార్డు కౌన్సిలర్ జెసిబి రమణపై వెను వెంటనే ఎఫ్ఐఆర్ ను నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు మధు, జింకా చలపతి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

తెదేపా కార్యకర్తకు పరామర్శ

విశాలాంధ్ర-రొద్దం: మండలం పరిధిలోని బూచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హరిజన నాగరాజు ప్రమాదవ శత్తు గాయపడి కాలు విరిగింది. అతనికి ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పరామర్శించి వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటుగా మాధవ నాయుడు,శ్రీసత్య సాయి జిల్లా ఇద్దరు ఆర్థిక సహాయం అందచేశారు. మండల పరిధిలోని రాచూరు గ్రామం నందు తెలుగుదేశం కార్యకర్త మధుసూదన రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి భౌతిక నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంజినేయులు, స్టేట్ ఐ టి డి పి స్పోకెన్ పర్సన్ రెడ్డి, వారి మంజునాథ్ ,మబ్బుషా, మురళి, అనిల్, అశోక్, హెచ్ నారాయణ మరియు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయం నుండి పుస్తకాల సేకరణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం నుండి సాధారణ పుస్తకాలను కొనుగోలు చేసి జిల్లాలోని అన్ని శాఖల గ్రంథాలయాలకు పుస్తకాలను ఆదివారం గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఉమా మోహన్ రెడ్డి కార్యదర్శి రమ చేతులు మీదుగా పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయం నుండి ధర్మవరం తెలుగు 326, ఆంగ్లము 57, హిందీ 6 వెరసి 389 పుస్తకాలను ఇవ్వడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పుస్తకాలను త్వరలోనే పాఠకులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయంలో ప్రతి ఒక్కరూ సభ్యతమును తీసుకోవాలని వారు కోరారు.

వంతెన మరమ్మత్తు పనులు పరిశీలిన

విశాలాంధ్ర-రొద్ధం: సత్యసాయి జిల్లా మండల పెద్దమంతూరు పెదనాన్నదిపై నిర్మించిన వంతెన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంతెన పైభాగం రహదారి గుంతల మమై వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉండేది. పెనుగొండ శాసనసభ్యులు మాలక గుండ్ల శంకర్ నారాయణ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వంతెన పై వాహన రాకపోకలు ఇబ్బంది గురించి గమనించి వెంటనే ఆర్ అండ్ బి అధికారులకు ఒంటరి మన బతుకులు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికార మర్మం చేపట్టారు. ఆదివారం స్థానిక ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది, కన్వీనర్ తిమ్మయ్య, బి. నరసింహులు పాల్గొన్నారు.

8న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశం

విశాలాంధ్ర -ధర్మవరంటౌన్: విజయవాడలోని దాసరి భవన్ లో ఈనెల 8న ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కట్ట హేమ్సుందర్రావు జింకా చలపతి ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి చేనేత సంఘం బాధ్యులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి హాజరు అవుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న చేనేత పరిశ్రమ, జీఎస్టీ బాదులతో కుంటపడిన చేనేత ఉత్పత్తుల వ్యాపారం, రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఆత్మహత్యలు, బలవన్ మరణాలు, చేనేత కార్మికులకు బడ్జెట్ కేటా కేటాయింపులో పాలకుల నిర్లక్ష్యం, చేనేత రిజర్వేషన్ చట్టం ఉల్లంఘన వలన చేనేత పరిశ్రమ సంక్షోభం, సహకార సంఘాలకు రావలసిన బకాయిలు తదితర సమస్యలపై ప్రధానంగా చర్చించడం జరుగుతుందన్నారు. కావున రాష్ట్ర సమితి సభ్యులు సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

ఎమ్మెల్యేను కలసిన విద్యుత్ శాఖ ఎస్ఈ

విశాలాంధ్ర -పెనుకొండ: ఎమ్మెల్యే కార్యాలయం లో ఆదివారం శ్రీసత్య సాయి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే మాలగుడ్ల శంకర నారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా అనంతపురం నూతన విద్యుత్ శాఖ ఎస్ ఈ.ఎం సురెంద్ర ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి జిల్లాలో విద్యుత్ సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.

వైభవంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవము

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గుంతకల్లు గ్రామంలో ఇటుకల పల్లయ్య ఎల్లమ్మ దేవి విగ్రహావిష్కరణ చేసి సంవత్సరం పూర్తి కావడంతో ఆదివారం ఆలయ ప్రథమ వార్షికోత్సవం బకుల గంజి గోత్రము చెందిన కురుబలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం గంగపుజ అనంతరం నూతనంగా తయారుచేసిన అమ్మవారికి వెండి ముఖ కవచంతో పల్లకి ఉత్సవం అన్నదాన కార్యక్రమం, రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కురుబలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బకుల గంజి గోత్రము చెందిన కురుబ సోదరులు పాల్గొన్నారు.